
# నమ్ముకున్న రాజ్యం

శాంతి నారాయణ

పొద్దు పడమటికి వాలింది. ఎండ తీవ్రత ఇంకా తగ్గలేదు. తుమ్మచెట్లల్లో నుంచీ కీచురాళ్లు 'గీ' మని అరుస్తున్నాయి. చుట్టూ వున్న బీటి నేలల్లో అక్కడక్కడ చుట్టగాలికి చెత్తాచెదారమంతా పైకి లేస్తూ వుంది.



ఆకులేటి వంకగట్టు వెంబడి తుమ్మచెట్ల కింద సీమజాతి చెట్లకింద కూర్చొని కొంతమంది సుగాళీ ఆడవాళ్లు చిన్నచిన్న సుత్తులతో సున్నపురాళ్లను వడకలు చేస్తున్నారు. ఏడెనిమిదేళ్లనుంచీ పద్దెదేండ్ల వయసు వరకూవున్న పిల్లలు ఎవరి పనుల్లో వాళ్లు మునిగిపోయినారు.

సున్నపురాళ్లను వడకలు చేస్తున్న వాళ్లకు కొంచెం యెడంగా రెండు మూడు సున్నపు బట్టీలు కాలుతూ పొగలు చిమ్ముతున్నాయి. రెండు బట్టీలలో మగవాళ్లు కట్టెలనూ సున్నపురాళ్లనూ వరుసలు వరుసలుగా పేరుస్తున్నారు. కొంతమంది పక్కనున్న బోదగుట్టలోనుంచీ సున్నపురాళ్లను తవ్వుకొని బండ్లకెత్తుకొని వొస్తున్నారు.

ఒక తుమ్మ చెట్టుకింద కమలాబాయి, సుత్తితో సున్నపురాళ్లను వడకలు చేస్తూ వంకనారవ వైపు చూస్తూవుంది. అక్కడ ఆమె పెద్ద కొడుకు రామా నాయక్, భూమిలో దాక్కున్న సీమజాలి వేర్లను కష్టపడి బయటికి కుళ్లగిస్తున్నాడు. రెండో కొడుకు భీమ్లానాయక్, తల్లి దగ్గరున్న సున్నపురాళ్ల వడకలను తట్ట గంపకెత్తు కొని బట్టీ దగ్గర కుప్పబోయడానికి అవస్థపడుతున్నాడు. కూతురు సక్కూబాయి మరో కొడుకు చెందూ, తల్లి చెప్పినట్లు సున్నపురాళ్లలో చిదుగును తీసివేయలేక ఆట్లాడుకోవడం వొదులుకోలేక అవస్థపడుతూవున్నారు. కమలాబాయి ఆ కందమ్మలందరినీ గమనిస్తూ ఆట్లాడే పిల్లలను గదురుకుంటూ నచ్చజెప్పుతూ బెదిరిస్తూ తన పనిలో తాను నిమగ్నమవుతూ వుంది.

మౌనంగా సున్నపురాళ్లను వడకలు చేస్తున్న కమలాబాయి చెక్కిళ్లలోనుంచీ చెమట కారుతూ వుంది. తలమీద నుంచీ వెనక్కి ముసుగు మాదిరి వేలాడేసుకున్న 'ఛాంటియా'ను సెగకు తట్టుకోలేక పక్కకు తీసివేయడంతో ఆమె వీపుమీద జారుతున్న చెమటధారలు కనిపిస్తున్నాయి. యెదకు అడ్డంగా కట్టిన యెర్రటి 'కాంచిలీ', చెమటతో తడిసి, దాని మీదున్న అద్దాలలోని తళుకంతా తగ్గి వుంది. నడుము నుంచీ మోకాళ్ల కింది వరకూ కట్టుకున్న 'ఫేటియా' బాగా మాసిపోయి వుంది. కాళ్లలో కడియాల మాదిరున్న యిత్తడి 'కోల్డాలు', సున్నపురాళ్ల ముక్కలు చిట్లుతున్నప్పుడల్లా పుటుక్కు పుటుక్కుమని శబ్దం చేస్తునాయి. మోచేయి దగ్గర్నుంచీ ముంజేయి వరకూ తొడుక్కున్న ప్లాస్టిక్కు 'బల్యాలు' యెడతెరిపి లేకుండా సవ్వడి చేస్తున్నాయి. చెంపల మీద వెంట్రుకలు వేలాడేసుకున్న 'ఘూంగ్రీ టోప్లీ'లూ, కుడి ముక్కు దొప్పకింద పెద్దరింగు మాదిరున్న 'భూరియా' నిరంతరాయంగా కదలాడుతూ వింతగా కనిపిస్తున్నాయి.

సున్నపు రాళ్లను పగలగొడుతూ మధ్యమధ్యలో బరువుగా నిట్టూరుస్తూ వుంది కమలాబాయి. ఆడుకోవలసిన వయసులో శక్తికి మించిన పనులు చేస్తూ కందిపోతున్న పసి కందమ్మలను చూసి కన్నతల్లి హృదయం ఎంతక్షోభ చెందిందో యేమో, ఆమె కళ్లు రెండూ నిండిన వుప్పునీటి చెలమలుగా మారుతున్నాయి. ఆ చెలమల్లో నుంచీ క్రమంగా పొంగి పొర్లుతున్న వెచ్చని నీటి పొరల్లో గతమంతా ఆమెకు స్పష్టంగా కనిపిస్తూ వుంది.

పన్నెండేండ్ల కిందట సోమ్లా నాయక్‌తో తన పెండ్లి జరిగింది. పెండ్లి అయ్యేనాటికి తనకు పదారేండ్లు. అప్పటికే తాను ఐదో తరగతి వరకూ చదువుకొని బడి మానేసింది. ఆత్మకూరుకు వెళ్లి హైస్కూల్లో చదువుకోవాలనే కోరిక తనకున్నా యింట్లో పెద్దలు అంగీకరించలేదు. తమ సుగాళీ కులంలో ఆ మాత్రం చదువుకోవడమే గొప్పఅని, ఆడవాళ్లు పెద్దగా చదువుకోవడం తమ కులానికి తగదని అదనీ యిదనీ తమ తాండా వాళ్లంతా అడ్డుపుల్లలు వేయడం తన తండ్రికి సాకుగా దొరికింది. దానితో తన చదువు ఆగిపోయింది. కాదు కూడదని అలిగి కూర్చోడానికి తనకప్పుడు యేమీ తెలియదు.

తన తండ్రి మేగ్యా నాయక్ పంపనూరు తాండాలో సన్నకారు రైతు. తమకు పదెకరాల యెలిపొలం వుండేది. తన తండ్రికి గంపెడు పిల్లలు పుట్టినా అందరూ చిన్నతనం నుంచీ వ్యవసాయం పనులు నేర్చుకొని పొలాల్లో తమ పనులయిన తర్వాత యితరుల పనికి పోతూ వొకరిని ఆశించకుండా బతికే వాళ్లు. నాయన తమకు ఏ యిబ్బందులూ కలగకుండా చూసుకునే వాడు. నిరంతరం పనీపాటలు చేస్తున్నా కష్టమనిపించేది కాదు. చేతి నిండా కష్టం చేసి కడుపు నిండా తిని కంటి నిండా నిద్ర బోయేది తాను.

పెండ్లి తంతు ముగిసిన నెల దినాలకే తాను మెట్టినింటి కొచ్చింది. వొచ్చిన కొత్తలో కొంత బెరుకు బెరుకుగా వున్నా, పుట్టింటి మీదికి మనసు పోతున్నా సోమ్లా తనమీద చూపే ప్రేమతో తానన్ని మరిచి పోయేది. తనకంటే అందంగానూ పొంకంగానూ వుండే సోమ్లా తనకేదీ తక్కువ గాకుండా చూసుకోవడం పుట్టింటిని తొందరగా మరిపింపజేసింది. పైగా పుట్టింటి వ్యవసాయం కన్నా మెట్టినింటి సేద్యం తనకెంతో తృప్తినిచ్చేది. ఆ తృప్తితో ఎంత కష్టం చేసినా అలసట అనేదే తెలిసేది కాదు.

నాగలగుడ్డం తాండాలో తన అత్తగారిది మంచి వ్యవసాయం. యెనిమిదెకరాల యెలిపొలమంతా యెర్రని తండుగడ్డ. దాని పక్కనే రెండెకరాల మాగాణి. ఆ మాగాణికి ఆకులేటి కాలువ ద్వారా తుంగభద్ర డ్యాము నీళ్లొచ్చేవి. వొక రకంగా వర్షం పడినా చేన్లో అరవైడెబ్బై మూటలు శెనక్కాయలూ మాగాణిలో నలభైయాభై మూటల వొడ్లూ యింటి కొచ్చేవి. యిల్లంతా ధాన్యంతో కళకళలాడేది. యింటిముంగిట్లో ఆనందం వెల్లివిరిసేది. ఆ ఆనందంతో మొగునింటికి వచ్చిన మరుసటి సంవత్సరానికే తాను పుట్టింటిని మరిచి పొయ్యింది.

మనసుకెంతో తృప్తినిచ్చిన బతుకులో వొకరి తర్వాత వొకరు మీద మీద తనకు నలుగురు పిల్లలు కలిగినారు. ఇంటినిండా బావ పిల్లలూ తన పిల్లలూ మరిది పిల్లలూ కలిసి ఆడుకుంటూ అల్లరి చేస్తూ వొకరి మీదొకరు పితూర్లు చెప్పుకునేవాళ్లు. వెంటనే వొకటయిపొయ్యేవాళ్లు.


యెంతటి కమ్మని నిజం! అదంతా తన కళ్లముందే కలగా మారిపోయింది వరసగా నాలుగయిదు సంవత్సరాల వొరుపు తమ బతుకునింతగా యెండగడుతుందని తాననుకోలేదు. బంగారం పండే తమ చేన్లో మళ్లీ వేరుశెనక్కాయల రాసులు తానింక చూస్తుందో లేదో! దొంపులు దొంపులుగా కనిపించే తమ మడి కయ్యల్లో గలగలమని వూగే వొరివెన్నులు తనకు మళ్లీ కనిపిస్తాయో లేదో ! పాదరసం మాదిరుండే తన పిల్లలు మళ్లీ బడికి పోతారో లేదో! ఇంక తమ బతుకంతా యీ సున్నమేనేమో! ముందు



## ఒకే ఒక్కడు

క్రికెట్ పిచ్చి ముందు దేశాధినేత కూడా దిగదుడుపే. *1998*లో రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో అదే రుజువయింది. ఆ కార్యక్రమంలో సచిన్ టెండుల్కర్‌కు 'రాజీవ్ ఖేల్‌రత్న' అవార్డు ఇచ్చారు. అవార్డు ప్రదానం పూర్తయ్యాక హాలులోని ప్రతిఒక్కరూ ఆటోగ్రాఫులకోసం సచిన్‌ను చుట్టుముట్టారు. ఆఖరికి తన అంగరక్షకులు కూడా సచిన్ వైపు పరుగెత్తడంతో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఒక్కడే ఓ మూలన బిక్కుబిక్కుమంటూ చాలాసేపు నిలుచుండిపోయారు!

– సి.వి.



## ఫోన్లలోనే ప్రేమాయణం

**చూ**సే వుంటారు ఈ ఒయ్యారి బాలీవుడ్ వగలాడిని. ఆమధ్య కృష్ణవంశీ 'ఖడ్గం'లో కూడా నటించింది. సన్నగా, కోల ముఖంతో కనిపించే నాజూకు వన్నెలాడే కిమ్‌శర్మ. వయసొచ్చిందనుకుందేమో లవ్‌లో పడింది పాపం. ఓ స్టార్ క్రికెటరన్‌ను బుట్టలో వేసుకోవాలని తెగ తాపత్రయపడుతోంది. అతడెవరో కాదు, స్మార్ట్‌గా ఒడ్డు వాలు పొడవులతో నిగనిగలాడే యువరాజ్‌సింగ్. ప్రతిరోజూ ఫోన్‌లో పలకరిస్తోందట యువరాజ్‌ను కిమ్‌శర్మ. ఇక ఫిఫ్టీలు కొడితే ఫ్లయింగ్ కిస్‌లు, సెంచరీలు కొడితే అసలైన కిస్‌లు ఇస్తానంటోందిట. పాకిస్తాన్ టూర్‌కు వెళ్ళిన యువరాజ్‌కు ప్రతిరోజూ కిమ్‌శర్మ అర్ధరాత్రివేళ ఫోన్‌లు చేసి కుర్రాడికి నిద్దుర కరువు చేస్తోంది. గతంలో అందరూ మందిరా బేడీతో సంబంధాలున్నాయన్నారుగానీ ఇప్పుడు అతను కిమ్‌పై మోజు పెంచుకున్నాడు. యువరాజ్ కూడా ఫోన్‌ల వల్ల ఇబ్బంది పడినట్టు కనిపించకుండా ఎడాపెడా మాట్లాడేస్తున్నాడు. దొరికిందే తడవుగా కిమ్... గంటలతరబడి మాట్లాడుతోంది. ప్రస్తుతమైతే ప్రేమాయణమే.. పెళ్ళి మాటేమిటో త్వరలో చెబుతానంటోంది ఈ ఒయ్యారి భామ.

ముందుకు ఏ దారి చూసుకోవలసి వొస్తుందో! మళ్లీ తన బతుకెప్పుడు కళకళలాడుతుంది? 'ఘుంగటీ'తో కూర్చిన పచ్చని 'ఛాంటియా'ను తలమీద ముసుగ్గా వేసుకొని నెత్తిమీద పాపిటలో వెండి 'టీకిలీ' వేలాడేసుకొని తాను సుగాలీ ఆడోళ్లతో కలిసి ఆడుతూ పాడుతూ మళ్లీ దీపావళి చేసుకునేదెన్నడో!

తన ప్రశ్నలకు సమాధానాలు దొరకక ముందే కన్నీరంతా కరిగిపోవడంతో కమలాబాయి తేరుకొని సున్నపు బట్టీల వైపు చూసింది. అప్పుడే వొచ్చిన సోమ్లా నాయక్ గిత్తల మెడపట్టీలను విప్పి పక్కకు తోలి సున్నపురాళ్ల బండిని బట్టీ దగ్గర ల్యావకెత్తి రాళ్లన్నీ కిందికి నూకి బండిని పక్కకు ఈడుస్తున్నాడు. డొక్కలు వేలాడేసుకున్న గిత్తలు నూకితేసాలు, పడిపోయే మాదిరున్నాయి. ప్రతీదీ అతుకులేసుకున్న బండి, గిత్తల కంటే అధ్వాన్నంగా వుంది.

బట్టీలోనికి దిగిన సోమ్లాకు భార్యాపిల్లలందరూ నుగ్గుల్నీ కట్టెల్నీ పగలగొట్టిన సున్నపు రాళ్లనూ అందియ్య సాగినారు. వొక్కొక్కవరసలో నుగ్గుల్నీ కట్టెలనూ సున్నపు రాళ్లనూ మార్చిమార్చి పేర్చినాడు సోమ్లానాయక్. మొత్తం బట్టినిండా పేర్చి కిందికి దిగి, బట్టికింద తూరుపు వైపున్న రంధ్రంలో కనిపిస్తున్న కట్టెల్ని అగ్గిపుల్ల గీసి అంటించినాడు. కాసేపటికంతా కింది వరసలోని నుగ్గులూ కట్టెలూ అంటుకున్నాయి. బట్టీ పై భాగం నుంచీ పొగరాబట్టింది. అంతటితో పక్కబట్టి దగ్గరికెళ్లి రెండ్రోజుల కిందట కాలి చల్లారిన ఆ బట్టీలో నుంచీ సున్నమంతా బయటికి తోడినారు. బాగా కాలి, తెల్లగా విచ్చుకున్న సున్నాన్ని చూసి సంతోషపడుతూ బండికెత్తుకొని అందరూ బండిమీద యింటికి బయలు దేరినారు.

గిత్తలు నడవలేక నడవలేక ముందుకు అడుగు లేస్తున్నాయి. గతుకుల్లో బండి వూగుతూ వుంది. బక్కచిక్కిన కూలివాడు తప్పని పరిస్థితుల్లో తప్ప తాగి యెగుడు దిగుడు దారిలో తూలుతూ నిలదొక్కుకుంటూ పోతున్నట్లు, బండి ముందుకు పోతూవుంది. బండిమీద కూర్చున్న పిల్లలకేమో గానీ కమలాబాయికి మాత్రం అదెక్కడ వొక్క సారిగా కూలిపోతుందేమో అన్నంత భయంగా వుంది. విరిగిపోయిన రెండు నొగలకూ మొన్ననే 'కంట్లు' కట్టిచ్చినాడు సోమ్లా. నొగల మీదున్న అడ్డపట్టీలు కొన్ని పుచ్చుబట్టి, కొన్ని పగిలి అన్నీ వొదులొదులయినాయి. బండిపనక బొక్కలన్నిటినీ వొరిగడ్డి చుట్టలతో మూసి సున్నం కారిపోకుండా చేసినాడు.

బండి చక్రాల ఆకులూ వొంపులూ సందులిడిసి సల్లుసల్లయితే మొన్ననే ఆ సందులన్నిటికీ కంసల ఆచారి దగ్గర కొత్త చెక్క పేళ్లు కొట్టించినాడు సోమ్లా. కమ్ములు రెండూ అరిగిపోయి వొదులయి బయటి కొస్తూవుంటే కొలిమి దగ్గర రెండు దినాలు కూర్చొని పాత కమ్మీలనే కాగబెట్టి మళ్లీ కట్టించినాడు. కమ్మీలు కడుతూ ఆచారి, 'బండినంతా యెగేయిచ్చుకోగూడదేమప్పా? మద్దెల్లో యాడన్నా యిరగబడితే బొట్టుకు తరం గాదుగదా!' అని సలహా యిచ్చినాడు. వొంట్లోని అవయవాలన్నీ మెత్తబడినప్పుడు దేన్ని మార్చుకోడానికి అవుతుంది? అన్నీ మార్చుకునే బదులు కొత్తదే తీసుకోవచ్చు. కొత్త బండిని తీసుకునే శక్తి వున్నప్పుడు తమ బతుకు యిట్లెందుకుంటుంది?

అయిదారేండ్ల కిందట వేరుశెనగలో తీసిన కలుపు గడ్డినంతా వేసుకొని యింటికొచ్చిన దినాలూ పంట పండినప్పుడు మాసూలంతా దొడ్లోకి తోలిన దినాలూ అప్పుడు టైరుబండిమీద కూర్చొని వొచ్చిన అనుభవాలూ అన్నీ గుర్తువొచ్చినాయేమో, కమలాబాయి కళ్లల్లో వొక్కసారిగా నీళ్లు సుళ్లు తిరగసాగినాయి. వాటిని పిల్లలకు కనిపించకుండా పక్కకు తిరిగి 'ఛాంటియా' కొంగుతో వొత్తుకుంటూ పడమటి వైపు చూసింది. సున్నపు బట్టీలపాగ భరించలేకనేమో, సూర్యుడు బోదగుట్ట కిందికి దిగిపోతున్నాడు.

***

అమ్ముడుపోని సున్నాన్నంతా కొడుకు భీమ్లానాయక్ చిక్క్యాలలో నింపినాడు. నింపిన చిక్క్యాలను కమలాబాయి గాడిదల మీద వేసింది. చేతి కొచ్చిన డబ్బులతో సంత జేసింది. సున్నం అమ్మిన దుడ్లన్నీ ఖర్చుజేసినా నాలుగు దినాలకు సరిపోయే సంత దినుసులు కూడా చెయిసంచి లోకి రాలేదు. చెయి సంచిని బిర్రుగా కట్టి గాడిదమీద వేసింది. కొడుకు భీమ్లాను వొక గాడిద మీద కూర్చోబెట్టింది. సాయంకాల మవుతుండగా గాడిదల వెనక నడుస్తూ గార్ల దిన్నె నుంచీ తమ పల్లె నాగల గుడ్డం తాండాకు బయలుదేరింది కమలాబాయి.

గార్లదిన్నె నుంచీ నాగలగుడ్డం తాండాకు ఐదుకిలోమీటర్ల దూరం వుంటుంది. మూడు కిలోమీటర్ల వరకూ సింగనమల రోడ్డుమీద వెళ్లి అక్కన్నుంచీ తాండాకు బండిజాడ వెంబడి పోవలసి వుంటుంది.

గాడిద మీద కూర్చున్న భీమ్లా అటూయిటూ కాళ్లు జారవిడిచి నిక్కరజోబీలో పోసుకున్న బఠానీ గింజలు వొక్కొక్కటి నములుతూ అగ్గి పెట్టెలో తుమ్మాకు మీద భద్రంగా వుంచిన జీరంగిని బయటికి తీసినాడు. దానిమెడలో కట్టిన దారం కొనను పట్టుకొని, అది 'జుయ్' మని పైకి లేస్తూ చేతులమీద వాలుతుంటే దానితో ఆడుకుంటూ వున్నాడు. గాడిదలు రోడ్డుకు ఎడమ పక్కన మట్టి బాట మీద గిట్టలతో దుమ్ము లేపుకుంటూ ముందుకు పోతున్నాయి. వాటి వెనక మౌనంగా ఆలోచిస్తూ నడుస్తూ వుంది కమలాబాయి.

పద్దన్నుంచీ సందకాడదంకా అమ్మినా వొగ సిమెంటుమూటెడు సున్నం గుడకా అమ్ముడు పోల్యా. యేమి యాపారమో. యేమో! ఉగాది పండుగ సంతనీ సున్నమంతా అయిపోతాదనీ సిక్క్యాలనిండా రొండు గాడిదల మీద యేసుకో నొత్తే యెవురూ మూచ్చూడనేల్యా. మామూలుగా వర్తనగా తీసుకుండేవోల్లు గుడకా రాల్యా. వొగపక్క ఆతనూ బండినిండా సున్నమెత్తుకోని పెద్దకొడుకు రామూను యెంటేసుకోని పల్లెల మింద పొయి నాడు. యింగ అది యామాత్తరమో!

యేడెనిమిదేండ్ల కిందటిదంకా ఉగాది సంతంటే గార్లదిన్నె బజారంతా జెనంతో కిటకిటలాడతా వుండె. అట్లాది జెనమే రాల్యా. యెట్లోత్తారు పాపం! నాలుగేండ్లాయ, బొత్తిగా పంట ల్యాక. సంసారాల్లో జిగివుంటే గదా పండుగ సంబర మనేది! యేడుకేడుకూ పండగ కలే తగ్గి పోతాంది. నాలుగైదేండ్ల కిందటిదంకా తానూ ఆతనూ

బండిపనక నిండా సున్నం పోసుకోనొచ్చి బజార్లో బండిడుసుకుంటే సాలు, సందకాటి కల్లా వొగ సున్నపొడక గుడకా మిగిలేది కాదు. యిన్నూరు మున్నూరు లెక్కా రొండు సంచుల్నిండా వొడ్ల గింజలూ జమయ్యేవి. అట్లాది యెంత తారు మారాయనో కాలం!

అంతేగాకుండా యీ మద్దెలో గార్లదిన్నె, మండలం అయినంక టవును పాయికి తిరుక్కుంది. కొత్తకొత్త యిండ్లు దిక్కుల్యాకుండా తయారయి తానే వుండాయి.

కానీ యిండ్లకంతా అవేంటివో జెనతా సున్నం గినతా సున్నం, అట్లాటివి పూసుకోబట్నారు. అవన్నీ యాడో ప్యాక్టరీల్లో తయారయితాయంట! ఆ సున్నం గొడితే సేతలకూ బట్టలకూ అంటుకోనే అంటుకోదంట! అట్లాదొచ్చినంక దీన్ని యెవురు మూచ్చూతార్? యేమిటిదో, కొత్తకొత్త ప్యాక్టరీలూ కొత్తకొత్త వొత్తువులూ వొచ్చినంక మనుసులు సేతల్తో చేసేదాండ్ల యిలవే తగ్గిపోబట్టె. యెవ సాయం జూత్తే అట్ల కాలబడె. యిట్లా రుత్తిపనుల్ని నమ్ముకుంటే యివి యిట్లయిపాయ. యింగ యావల్లన బతికేది? పిల్లోల్లను యెట్ల కాపాడు కుండేది?

పిల్లోల్లను తల్చుకుంటే కడుపులో సంగటమ యితాది. మంచి సత్తవయిన తోట్లో బోదుల మింద అల్లుకోనుండే దోస తీగెల్లో నవురుగా వూరిన నాగు దోసకాయల మాదిరి పిల్లలు యెదుగుతా వుంటే చూసి కడుపు నిండిపోతా వుండె. ఆకిల య్యేదే కాదు. 'పిల్లోల్లు సాగుసుగానే కాదు, తెలి విలో గుడకా శాకల మాదిరుండారు. టవునుకు పంపిచ్చి బాగా సదవిచ్చండ్రా' అంటాని యిరుగూ పొరుగూ అంటావుంటే యిని వొగపక్క సంబరపడతానే యింగొగపక్క, 'యాడ అందరి దిట్టీ తగుల్తాదోయేమో' అని కీడు సెంకిత్తా దినామూ వాల్లకు దిట్టి తీసేది తను. కడాకు కండ్ల ముందరే పిల్లోల్లు లేవుడీపసీదు పట్టి పాయిరి. అందరి దిట్టీ తగిలి యిట్లయిందో యేమో! అయినా తన తిక్కాగానీ పంటలు పండక పూలమ్మిన సొట్నే కట్టెలమ్మే గతి పట్టినంక యెవురి దిట్టో తగిలేదే ముంది? పైగా తమ కుటుంబం బతుకొగటే కాదు గదా యిట్లయిందేది! యెట్లన్నా గానీ యీ బతుకు నుంచీ బయటపడి పిల్లోల్లనన్నా సక్కజేసుకుండేది మేలు. యావల్లన చేసుకోవల్లనో యేమో!

ఆలోచన చేస్తున్న కమలాబాయి మనసుకేదయినా తోచినట్ల యిందేమో, ఆమె నడక తటాలున వొక్క నిమిషం ఆగిపోయింది. వెంటనే బరువుగా నిట్టూరుస్తూ మళ్లీ నడక ప్రారంభమయింది. యిప్పుడామె తీవ్రంగా ఆలోచిస్తూ వుంది. అందుకేనేమో, నడకలో కొంచెం వేగం తగ్గింది.

ఆ గుంతకల్లులో సుగాలోల్ల పిల్లలకు బొగు గిరాకీనంట! మిగతా వాల్ల పిల్లలకంటే సుగాలోల్ల పిల్లలకు ముక్కులూ మొగాలూ బాగుంటాయని కలరు గుడకా బాగుంటాదని బొంబాయి సేట్లు శానా యిట్టపడతారంట! దిగవ కొట్టాల్లో వుండె రాగ్యానాయక్ పెండ్లాము సోనీబాయి మొన్న గుంతకల్లుకు బొయి, వుంటకుడుము లెక్క నుండే తన ఆర్నెల్ల పిల్లోన్ని వొగసేటుకు పద్దెదువేలకు అమ్ముకోనొచ్చిందంట! యింట్లో కాయిలా పడిన పెద్దకొడుకును కాపాడుకుండేకి మొగుడే సోనీని వొప్పిచ్చి ఆ పని చేసుకోనొచ్చినాడంట! రొన్నాల్లు వూరంతా వొగరి సెవ్వొగరు కొరుక్కున్నా మల్లా రొన్నాల్లకే అందురూ మరిసిపొయినారు. మర్సిపాక యేంజేత్తారు? ఆడిపోసుకున్నోల్లంతా వొగరొండు దినాలు సంగటి గింజలిచ్చి రాగ్యా సంసారాన్ని ఆదుకుంటే ఆదుకుండేరు గానీ సేతికొచ్చిన సెట్టంత కొడుకును ఆదుకుంటారా? అనుకుంటేనే కనిపెంచిన మమకారం! ల్యాకుంటే యేందీల్యా. అయిదార్నెల్లు పెంచినోల్ల మింద యా నెర్లుంటాది?

ఆలోచిస్తూ నడుస్తున్న కమలాబాయికి యేవేవో గుర్తుకొచ్చి కళ్లల్లో నీళ్లు కమ్ముకున్నాయి. తొట్రుకుంటూ నడుస్తున్న ఆమె కాలి బొట్నేలికి రాయి తగిలి 'బొజ్జి' పోయినట్లయింది. వెంటనే అటూ యిటూ వెతికి రెండు గుండ్లమధ్యలో వున్న పసురాకు పీక్కొని అరచేతులతో నలిపి ఆ రసాన్ని చిట్లిన వేలిమీద పిండింది. నిమ్మపండుకంటే తీవ్రంగా మంట పుట్టించే అటువంటి చిట్కా వైద్యాలు యెన్ని చూసిందో యెన్ని చేసుకుందో యేమో రెండు క్షణాలు మనసంతా బిగబట్టి వోర్చుకుంది. పాత బట్ట పేలికను వేలిచుట్టూ గట్టిగా చుట్టి కట్టుగట్టుకొని పైకిలేచింది కమలాబాయి. లేస్తూ వున్నప్పుడు కడుపులోని గర్భం కొంచెం కదిలినట్లయి బాధనిపించిందో యేమో, రెండు నిమిషాలు పక్కనున్న బండమీద కూర్చుంది. వెంటనే తన గర్భంలోని బిడ్డతోపాటు సోనీబాయి కొడుకూ గుంతకల్లూ కనిపించినాయేమో, బరువుగా నిట్టూరుస్తూ మళ్లీ నడక ప్రారంభించింది. బిరబిరా అడుగులు వేస్తూ గాడిదలను చేరుకుంది.

కమలాబాయి వూరు చేరుకునే సరికి బాగా నసుకయింది. వీధిలో కరెంటు దీపాలు, మంచంబట్టిన ముసిల్దాని కంటిపాపల మాదిరి వెలుగుతున్నాయి. వీధి మలుపు తిరిగి యింటి దగ్గరికి చేరుకుంది కమలాబాయి. యింటి ముందున్న వీధి లైటు యెవరిమీద అలిగిందో యేమో వెలగలేక వెలుగుతూ వుంది. రోజూ వున్నదానికంటే మరీ అద్వాన్నంగా వుంది వెలుతురు. కొట్టం ముందు దాదాపు చీకటి పరుచుకుంది.

కమలాబాయి పిల్లల్ని కేకేసింది. యెవరూ పలకలేదు. సోమ్లా యింకా రాలేదనుకుంది. యింటి దగ్గరున్న పిల్లలిద్దరూ వాకిళ్లు పొరదీసి యెక్కడికెళ్లినారోనని అనుకుంటూ గాడిదల వెంట కొట్టం వెనకవైపున్న దొడ్లోకెళ్లింది. తల్లీ కొడుకూ యిద్దరూ కలిసి గాడిదల మీద నుంచీ సున్నపు చిక్కాల్యాలను కిందికి దించినారు. కమలాబాయి దినుసుల సంచి తీసుకొని కొట్టం లోపలికెళ్లి, 'బుడ్డీ గుడకా ముట్టిచ్చకుండా యెక్కడ సచ్చినార్రా? వొసేయ్ సక్కూ, వొరా సెందూ' అంటూ గట్టిగా అరిచింది. ఎవరూ పలకలేదు. వీధిలైటు గుడ్డి వెలుతురు వాకిలి దాటి కొద్దికొద్దిగా లోపలికి పడుతూ వుంది. ఆ గుడ్డి వెలుతుర్లోనే చూసింది కమలాబాయి.

పొయ్యి మీద నుంచి అన్నం వొండే తపెల పక్కకు వొరిగిపోయింది. వుడికిన అన్నమంతా గంజిలో చెల్లాచెదురుగా పడింది. దాన్ని గరిటెతో గబరాగిన్నెలోకి భయంభయంగా యెత్తివేస్తున్నాడు నాలుగేండ్ల చెందూ. అదంతా చూడగానే కమలాబాయికి అరికాల్లో మండింది. పొయ్యి దగ్గర మట్టిపాలయిన అన్నాన్ని చూసి కడుపులో సంగటమయింది.

పొద్దున గార్లదిన్నెకు పోతూ మట్టిబోనలో వున్న బియ్యపు గింజలన్నీ చేటలోకి గుమ్మరించి చూసింది. అర్థశేరే వున్నాయి. అందరికీ సరిపోవు. 'సరిపోయినా అవే, సరిపోక పాయినా అవే. రేత్తిరికి అవే వుడకబెట్టి, వొంకాయ కాల్చి సింతొక్కు నూరి పెట్టిండు. వొల్లు దెగ్గిరుంచుకోని రొంత యెల్తరుండంగనే అన్నీ చేసిపెట్టు. ల్యాకుంటే సెమ్టాలు తీత్తాను' అని తట్టితట్టి చెప్పింది సక్కూబాయికి.

## చాందినీ చౌక్‌లో కోడలుపిల్ల



రూపాయి బిళ్లంత బొట్టుతో అమ్మలక్కలనందరినీ ఆకట్టుకున్న కోడలుపిల్ల తులసి ఇప్పుడు చాందినీ రాణి అవుతోంది. చాందినీ రాణి ఏంటీ అనుకుంటున్నారే అదేనండీ... చాందినీ చౌక్‌నుండి పార్లమెంటుకు పోటీ చేస్తున్నారు. 'క్యూంకిసాస్ కభీ బహుతీ' కుటుంబ ధారావాహికంతో అందరినీ ఆకట్టుకున్న స్మృతి ఇరానీ ఇప్పుడు ఢిల్లీలోని చాందినీ చౌక్ నియోజక వర్గం నుండి బిజెపి అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఈమెకు ప్రత్యర్థి ఎవరో తెలుసా... అదే పేరుమోసిన లాయర్ కపిల్ సిబాల్. చాందినీలో కోడలు తులసి చక్రం తిప్పుతుందేమో చూడాలి.



## ఇసుక విగ్రహాల కళ

కళాకారుని ప్రతిభకు అంతులేదని చెప్పడానికి ఇదో నిదర్శనం. టెక్సాస్‌లోని ఓ మ్యూజియంలో ఇసుకతో తయారైన ఇలాంటి బొమ్మలు మరెన్నో కొలువుతీరి వున్నాయి. జంతువుల చేతిలో కనిపిస్తున్న ఈ వాయిద్య పరికరాలు మీటనొక్కితే చాలు పలికేట్టు వుంటాయి. వివిధ ఆకారాలతో కనిపించే ఇలాంటి భారీ విగ్రహాలు ఈ మ్యూజియంలో సుమారు రెండొందల పైనే వున్నట్టు అంచనా. ప్రాణమున్న బొమ్మల్లా కనిపించే ఇలాంటి ఇసుక విగ్రహాలు చూపరులను ఆకట్టుకోవడంలో వింతేముంది?

కడాకు యేదనుకోకూడదో అదే జరిగింది. అందుకే కమలాబాయికి కోపం నసాళానికంటింది. భరించలేకపోయింది. 'కూడొండి పెట్టమంటే అంతా మట్టిలేకి కాలబెట్టినారే, మీకేమీ పొయ్యేకాలమొచ్చిందర్రా? మీకు దూము తగలా! ఆ బేబర్సిది యాటికి బొయ్యిందీ?' అని అంటూ నాలుగు జాడించింది కొడుకును. వాడు 'అల్లల్లల్ల' అని యేడుస్తూ, 'అమా, కొట్టద్దమ్మా. గంజి వొంచేతప్పుడు అక్కయ్య సేతల మిందికి గంజి పడతానే తపిల్ని జారిడిసిందమ్మా. అక్కయ్య సేతులు బొబ్బలు పొయినాయమ్మా. యేడిసేడిసి ఆడ పండుకుండాదమ్మా. అక్కయ్యను గుడకా కొట్టద్దమ్మా' అని దుఃఖపోతూ కాళ్లకు అడ్డంపడినాడు చెందూ.

గంజి వొంచుతూ బిడ్డ చేతులమీదికి పోసుకుందని వింటూనే ఆమె కోపమంతా వొరిగడ్డిమంటమాదిరి ఆరిపోయి, వొక్కసారిగా కన్నమమకారం పొంగిపొర్లిందేమో, చేతిలో వున్న సంచిని పక్కకు పడేసి బిడ్డ దగ్గరికి వురికింది. చేతులు బొబ్బలెక్కి మంటతో మూలుగుతున్న బిడ్డను వొడిలోకి తీసుకొని, 'యెంత పని చేసుకుండావుగదే! యీ పాపిట్టిదానికి పుట్టి యెన్ని బాదలు పడతాండారే! పసికందమ్మలకు యెట్లా గతొచ్చిందిరా బగమంతుడా!' అంటూ పొగిలి పొగిలి యేడ్చింది కమలాబాయి. యేడుస్తూనే పసిపిల్లల కడుపులు గుర్తుకొచ్చినాయేమో, కన్నీళ్లు తుడుచుకుంటూ పైకి లేచి పక్కనున్న సీతాబాయి యింటికెళ్లి కాళ్లావేళ్లా పడి. శేరు బియ్యం బదులు తెచ్చి గబగబా వొండింది. అంతలోనే పక్క పల్లెలకు పోయిన సున్నం బండి వొచ్చింది. వొట్టి చేతులతో రాకుండా అరమూట గింజలేసుకొని వొచ్చినందుకు కొంచెం వూరట పడింది కమలాబాయి.

వొండుకున్నది తిన్న కాసేపటికి పిల్లలు నలుగురూ యెక్కడి వాళ్లక్కడ ముడుక్కున్నారు. కమలాబాయి యెంగిలిబోకులన్నీ కడిగి యెత్తిపెట్టి బయటికొచ్చింది. సోమ్లా యింటి ముందున్న లోగిట్లో కుక్కి మంచమ్మీద కూర్చొని తుండుగుడ్డతో దోమల్ని తోలుతూ బీడీ తాగుతున్నాడు. పక్కింటి లక్ష్మానాయక్ యెదురింటి హనుమానాయక్ వాళ్ల లోగిళ్లలో మంచాల మీద కూర్చున్నారు. వొకరినొకరు పలకరించుకుంటూ మాటల్లోకి దిగినారు. పక్కపక్క యిళ్లు కావడంతో అందరూ వొకే లోగిట్లో వున్నంత దగ్గరగా వుండి మాట్లాడుతున్నారు. హనుమా నాయక్ సోమ్లా దగ్గరికొచ్చి తనూ బీడీ అంటించుకున్నాడు. లక్ష్మానాయక్ వక్కాకు నములుతున్నాడు. వాళ్లకు తోడుగా యింకా యిద్దరు ముగ్గురు పొద్దుబోక నిద్రరాక దగ్గరికొచ్చి కూర్చున్నారు. పక్కింటి గంగమ్మా యెదురింటి గౌరమ్మా వచ్చి కమలాబాయి పక్కన కూర్చున్నారు. ఆడవాళ్లందరూ మగవాళ్ల మాటలు వింటూ మధ్యమధ్యలో మాటలు కలుపుతున్నారు. అందరూ దిన దినగండమవుతున్న పరిస్థితులను గురించి దిగులుపడసాగినారు.

'ఈ సున్నం బట్టీలతో సంసారాలు గడపడం శానా కట్టమయిపోతాందప్పా. యెట్ల జెయ్యాల్లనో యేమో! ఇసారన్నా వాన్లు పడతాయో లేదో!' అని దిగులు చెందినాడు లక్ష్మణ.

'యెట్ల జెప్పేకి అయితాదప్పా? వాన్లు పడేదీ లేందీ మనెత్నమా?' అని సోమ్లా బరువుగా నిట్టూర్చినాడు.

'యెప్పుడో వాన్లు పడేకత దేవుడెరుగునర్రా! యీ వొచ్చే యెండలకాలంలో తాగే నీల్లకత యెట్లనో రొంత సూడండి. యింతదంకా ఆ సాయిబాబా పున్న్యాన తాగే నీల్లన్నా వొత్తాండాయి. యింగ రొన్నాళ్లకు అవి గుడకా రావంట! ఆనెంక యేంజెయ్యాల్లప్పా? తాండాలో రొండు బోరింగులుంటే రొండు యెండిపొయినాయి. యింగ యీ సుట్టుపక్కల నీల్లు పడతాయనే నమ్మకమే లేదు' అని విచారపడినాడు హనుమప్ప.

'సూత్తా వుంటే రాబొయ్యే కాలం శానా గడ్డుగా వుండేటట్లుందన్నా. వూరకనే మా వూరొదిలిపెట్టి అనంతపురం చేరుకుండేది మేలనిపిత్తా వుంది'' అని లక్ష్మణ తన నిర్ణయాన్ని బయటకేసినాడు.

'టవును జేరుకోడమంటే అనుకున్నెంత సులకాగ అయ్యేపనిగాదు లచ్చుమా. యీ కొరముట్లన్నీ యాడ పడేసి పోవల్ల? కట్టుకున్న పసులన్నిట్నీ యా కటికోల్లకు తోలల్ల? యిల్లూ వాకిలీ యేమి గావల్ల? బూమీ బుఱ్ఱా యేమయి పోవల్ల?' సవాలక్ష ప్రశ్నలు వేసినాడు సోమ్లా.

వూరొదిలిపోతే బాగుంటాదనే మాట వింటూనే సోమ్లా జీవనాడులన్నిటినీ యెవరో గుంజినట్లయింది. వొగ నాడు కలకలలాడిన పొలాలన్నీ మనసులో మెదిలినాయి. ఈ సంవత్సరం కాకుంటే రేపు సంవత్సరమయినా మంచి వర్షాలు పడకుండా పోతాయా? తమ చేన్లో వేరుశెనగ యిరగగాసి తమ సంసారాన్ని గడ్డకు వెయికుండా పోతాదా అనే ఆశ యెక్కడో వొక మూల తొంగి చూసింది.

'కొరముట్లూ పసులూ పొలాలూ యివన్నీ యేమిటికయ్యా? బతికేకే గదా! దాండ్ల నుంచీ బతుకు లేనప్పుడు దాండ్లనే నమ్ముకోని దాండ్ల పక్కనే సూసుకుంటా బతికేకి అయితాదా? దినామూ పత్తులు పండుకోని యెదిగే పిల్లోల్లను నాసినం జేసుకుంటే యెట్ల? కట్టంజేసి బతికేకి కండలుండాయి. యాడయినా కట్టం చెయ్యల్సిందేగదా! ఈడే సిల గొట్టుకోని వుండేకి యేముంది మనకీడ?' కుండ బద్దలు గొట్టినట్ల మాట్లాడింది కమలాబాయి. గంగమ్మ కమలాబాయితో గొంతు కలిపింది.

''రొంత బూమీ బుఱ్ఱా వుండాయి గద పాపా! వొగసారిగా తటక్కన దాండ్లనన్నిట్నీ వొగదెంచుకోని పొయ్యేకి అయితాదా? న్యాల రునం దడగ్గన తీరిపోతాందా తల్లీ? యాటికి బొయినా మన బతుకులింతే. వుండూరి నట్టమూ పొరుగూరి లాబమూ వొగటేనంటారు. దూరపు కొండలు నున్నగానే కనిపిత్తాయి. ఆటికి పోతే తెలుత్తాది, గుండ్లెన్నో గుంతలెన్నో! యెల్లకాలమూ యిట్లే వుంటాదా తల్లీ? రైతుల్నీ పల్లెల్నీ ఆదుకుండే గవుర్మెంటు రాకుండా పోతాదా?'' అని భవిష్యత్తు మీదున్న ఆశను బయటపెట్టినాడు హనుమప్ప.

'యా గవుర్మెంటు రైతును ఆదుకుంటాదన్నా? యెన్నో గవుర్మెంట్లొచ్చిపొయ. యాదీ యెవసాయం పక్క కన్నెత్తి సూడకపొయ. యెవసాయం కత దేవుడెరుగు. కడాకు తాగే నీల్లకోసరం అంగలార్చేతట్లయింది. మొన్నమొన్నటి దంకా వూపల్లాపల బండాటగానన్నా ఆ తుంగబద్ర నీల్లొత్తావుండె. యిప్పుడు అవీ బిగుసుకుండె.

ఈమద్దెలో అదేందో అంద్రీ నీవా కాలవంట! ఆ స్రీసెయిలం డ్యామ్ నుంచీ ఆ కాలవగుండా మన జిల్లాకు నీల్లు తీసకరావల్లని యెన్టీ రామారావు శానా దూరంగా ఆలోసిన చేసి పెద్దపెద్ద యింజినీర్లతో మాట్లాడి ఆ మాన్నుబావుడేమో పునాదిరాయి యేసిపొయ. ఆయన దాపున అదికారంలేకొచ్చిన సెంద్రబాబు ఆ కాలవను బిర్రిగ్గ తొగిచ్చి కిట్నానది నీల్లను మన జిల్లాకు తీసకొత్తాడని అంద్రి. యీ గడ్డ మింద బుట్టి రైతు కుటుంబం నుంచీ పైకొచ్చినోడు కాబట్టి యిక్కడుండే రైతుల్ని తప్పకుండా ఆదుకుంటాడని మనమూ అనుకుంటిమి. యెవసాయాన్ని సన్నసూపు జూత్తా పట్నమాసమోల్లకూ యాపారత్తులకూ పెద్దపెద్ద వుద్యోగత్తులకూ కంట్రాట్టర్లకూ పనికొచ్చే పనులు సేత్తా వుండాడు.

కల్లబొల్లి కతల్జెప్పి అరొసేతిలో వయికుంటం జూపిచ్చి మనం యేసే వోట్లతో యెవుడు అదికారానికొచ్చినా యేరుదాటి తెప్పను కాల్సడం తప్పా రైతును ఆదుకున్నోడుండాడా? కుర్చీమింద కుచ్చున్నోడు పతొక్కడూ కోట్లు కోట్లు యెనికేసుకోవడమే

గాకుండా అధికారాన్ని గుడకా తమ వార్సులకే దక్కిచ్చుకుండేకి యెంపర్లాడతావుండాడు – గానీ ఆపదలో వుండే రైతాంగాన్ని ఆదుకుండేకి శాశ్విత్వంగా యాదో వొగటి సెయ్యల్లని అనుకుంటా వుండాడా? వొగపక్క బగమంతుడూ రైతుమింద కన్నెర్రజెయబట్టె. యింగొగపక్క గవుర్మెంటూ పట్టిచ్చుకోకపాయ. పట్టిచ్చుకోనుంటే యీపొద్దు మన బతుకులిట్ల కాలిపొయ్యుండేవేమప్పా?'' లోప లున్న బాధనంతా యెల్లగక్కినాడు గంగానాయక్.

బాగా పొద్దుబోయినా నిద్రపట్టనీయని సమస్యలు వాళ్ల మాటల్లో పొంగిపొర్లుతూనే వున్నాయి. ఎంతసేపు మాట్లాడినా అవే సమస్యలు. అవే మాటలు. కనిపించని పరిష్కారాలు.

వాళ్ల మాటల సారాంశమంతా నీళ్లే! సమస్యల పరిష్కారమంతా నీళ్లే! నీళ్లు కనిపిస్తే చాలు, వాళ్ల సమస్యలకు పరిష్కారాలు కనిపిస్తాయి. కానీ నీళ్లే వాళ్ల చూపులకు కనిపించడం లేదు. ఆలోచనలకు అందడం లేదు. నీళ్లు దయజూపే ప్రకృతీ ప్రభుత్వాలు రెండూ దయమాలి కసాయిగా కనిపిస్తున్నప్పుడు యెంత సేపని ఆలోచిస్తారు పాపం! అందుకే అలిసిపోయి వొక్కొక్కరు మెల్లగా నిద్రలోకి జారుకున్నారు.

=====

ధర్మాసుపత్రి బయట చెట్టుకిందున్న సిమెంటు బెంచీ మీద వెనక్కివాలి ఆయాసంతో బాధపడుతూ వుంది కమలాబాయి. పక్కనే కూర్చొని సోమ్లా ఆమెను వోదారుస్తున్నాడు. ఎదురుగా వున్న మరొక బెంచీమీద ఇంకొక జంట కూర్చొని వుంది. నాలుగయిదేండ్ల వయసున్న యిద్దరు పిల్లలు వాళ్ల పక్కన కూర్చొని యేదో తింటున్నారు. వాళ్లిద్దరూ టవును మనుషుల మాదిరి వున్నారు. ఆస్పత్రిలో యెవరో బంధువుల్ని చూడడానికి వొచ్చి నట్లున్నారు. వాళ్లిద్దరూ కమలాబాయి వైపు చూస్తూ మాట్లాడుకుంటున్నారు.

'నెలలు నిండిన మనిషి నొప్పుల్తో బాధపడతా వుంటే ఆస్పత్రిలో చేర్పకుండా బయటపెట్టుకుండాడు! యెట్లా వాడు అయిండీని?'

'గర్భవతి మాదిరి లేదే. కడుపులో యేదో కణితి లేసినట్ల కనిపిస్తా వుంది. అయినా ముసిల్దానికి ఈ వయసులో గర్భమేందే తిక్కదానా?'

సోమ్లాకు వాళ్ల మాటలన్నీ వినిపిస్తున్నాయి. దగ్గరికెళ్లి వాళ్లకేదో చెప్పాలనుకున్నాడు. కానీ పేదరికం చెప్పనీలేదు.

పండుకోవాలనిపించిందేమో, కమలాబాయి మెల్లగా పక్కకు నడుము వాల్చి పండుకుంటూ నీళ్లడిగింది. చెయి సంచీలో వున్న గ్లాసు బయటికి తీసి యెదురుగా వున్న వాళ్ల దగ్గరికెళ్లి మంచినీళ్లు పోయించుకొని కమలాబాయికి తాపించినాడు సోమ్లా. టవును మనిషి తమ దగ్గరున్న బ్రెడ్డు ముక్కను సోమ్లాకు అందిస్తూ, 'ఆమెబాధపడతా వుంటే డాక్టరుకు చూపించకుండా బయటెందుకుండావయ్యా? ఇంతకూ ఆమె గర్భవతా ల్యాకుంటే కడుపులో...'' అని వేరే అనలేక ఆగిపోయినాడు.

'యేరే యేంది లేదు సారూ. అది గర్భవతే. నిన్నట్నుంచీ నడుములు నత్తావుండాయని బాధపడతా వుంటే అనుమానమొచ్చి ఆసుపత్రిలో చేరిపిచ్చేకి పిల్చుకొనొత్తినయ్యా. డాకటరమ్మ పరీచ్చజేసి, యింగా ఆర్నెల్లు గుడకా నిండలేదని యేంటివో మందులు రాయిచ్చింది సారూ' అని చీటీ చూపించినాడు సోమ్లా.

'ఈ వయసులో యింగా గర్భమేందయ్యా?' అని కొంచెం అసహనంగా అడిగినాడతడు.

'అది చూసేకి అట్ల కనిపిత్తా వుంది గానీ దానికి పెద్ద వొయిసేమీ లేదు సామీ. అంతా ముప్పై రొండేండ్లు గుడకా పూరా లేవు. రేపు వుగాది. పండగొత్తే ముప్పై రొండు దాటి ముప్పై మూడులో పడతాది' అని అమాయికంగా చెప్పినాడు సోమ్లా.

'యెంతమంది పిల్లలప్పా? యిది యెన్నో కానుపు?' టవునామె అడిగింది.

'ఆరుమంది తల్లీ. యిది యేడో కానుపు' దాచుకోకుండా చెప్పినాడు సోమ్లా.

'ముప్పై రెండేండ్ల వయసంటావు... ఆరుమంది పిల్లల్ని కనకుంటే యేమప్పా? అందుకే ఆయమ్మ అట్లుండేది? యిద్దరు ముగ్గురు పిల్లలు అయితానే ఆపరేషన్ చేసుకోగూడదా? ఆడమనిషివి, నువ్వన్నా చేయించుకోగూడదేమమ్మా?' నేరం చేసిన మనిషిని దండించినట్లు దండించింది.

'ఆపరేషన్ సేయిచ్చుకుంటే సంసారం గడసద్దా తల్లీ? పిల్లల్ని అమ్ముకోడానికే కంటావుండాను. ఆపరేషన్ సేయిచ్చుకుంటే వుండే పిల్లోల్లను యా గంప కింద ముయ్యల్ల'

కమలాబాయి నోట్లో ముద్దలు ముద్దలుగా మాటలు బయటికొచ్చినాయి. ఆ మాటలు వింటూనే టవునామెకు నోట్లో మాటలు రాలేదు. నిర్ఘాంతపోయింది. ఏమనాలో ఆమెకు దిక్కుతోచలేదు కాసేపు.

'ప్చ్! యేమి బతుకులో యేమిటో!' అని వొకక్షణకాలం సానుభూతి చూపి టవునతను భార్యాపిల్లలతో ఆసుపత్రి లోపలికి వెళ్లిపోయినాడు.

కమలాబాయి మెల్లగా లేచి కూర్చొని బుడిబుడి నడకలతో తల్లిదండ్రుల పక్కన నడిచిపోతున్న పిల్లలవైపు చూడసాగింది. వాళ్లు కనుమరుగై పోగానే కళ్లు మూసుకొని మౌనంగా కూర్చుంది. మూసుకున్న ఆమె కళ్లకు ఏ దృశ్యాలు కనిపించినాయో యేమో, ఆమె కనుగొలకుల గుండా నీళ్లు పొంగిపొర్లుతున్నాయి.

రగతం పంచుకోని పేగు తెంచుకోని పుట్టిండే బిడ్డలు! యిద్దురూ యిప్పుడెక్కడుండారో యేమో! యెట్లుండారో యేమో! యీ జెలమంలో యింగ వాల్లను చూసేకి అయితాదో లేదో! పెద్దోల్లయినంక తామెవురి బిడ్డలమని అనుకుంటారో? నా తిక్క గానీ యెందుకనుకుంటారు? అనుకోకపాతే మానె, యెవురెవురి బతుకులు యెట్లయిపోతాయో యేమో!

ఆ బగమంతుడు యెట్లా రాత రాసెనో! బూదేవి తల్లి తప్పకుండా గడ్డకేత్తాదనుకుంటా యీ మనిసి వూరొదలకపాయ. నమ్ముకోనుండే బూదేవి కడాకు అందర్నీ నట్టేట ముంచె. ఆ బూమే ల్యాకుంటే పిల్లల్ని అమ్ముకుండే గతి పట్టేదా? యెంతద్దుమానమయిపాయనో బతుకు!

కమలాబాయి జీవనాడుల్లో మాటలకందని వేదన సుళ్లుతిరుగుతూ వుంది. సోమ్లా నాయక్ భార్యను పైకి లేపినాడు. ఆమె మెల్లగా సోమ్లా వెంట బస్టాండు వైపు నడవసాగింది.

## అగస్సీకి ఇంటిబెంగ

స్టార్ ఆటగాడు, అమెరికా అందగాడు అయిన అగస్సీకి పాపం ఇంటిబెంగ ఎక్కువయిందట. స్టెఫీగ్రాఫ్‌ను ప్రేమించినప్పుడు భార్యను వెంటబెట్టుకు తిరిగే అవకాశముండేది కాని ఇప్పుడు ప్రతి చోటకి ఇద్దరు పిల్లలను తీసుకెళ్లాలంటే కష్టమవుతోందని ఆగస్సీ అభిప్రాయం. అందుకే నెలల కొద్దీ టూర్లకు వెళ్లినప్పుడు పిల్లలు గుర్తుకొచ్చి ఆటలో నిమగ్నం కాలేకపోతున్నానని అగస్సీ బాధపడుతున్నాడు. స్టెఫీ మాత్రం పిల్లలను తీసుకొచ్చేందుకు నేను సిద్ధమే నంటోంది. గడిచిన ఆరు టోర్నమెంట్లలో ఒక్కటి మాత్రమే గెలిచిన అగస్సీ నా ఓటమికి పరోక్షంగా నా పిల్లలే కారణమంటున్నాడు. అందుకే ఇంటికెళ్లేది ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తుంటాడుట.

